పోలీసుల ఔదార్యం.. అనాథకు అంత్యక్రియలు

బండ్లగూడ, ఏప్రిల్ 25:ఓ అనాధ మహిళ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి అత్తాపూర్ పోలీసులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. జీనత్ తన సోదరి ముస్కాన్‌తో కలిసి గత కొంతకాలంగా ఆరంఘర్ కూడలి వద్ద భిక్షాటన చేస్తూ జీవనం గడుపుతున్నారు. రెండు రోజుల కిందట జీనత్ మృతి చెందడంతో ఆమె సోదరి అంత్యక్రియలు నిర్వహించదానికి ఎవరి సహకారం దొరకకపోవడంతో నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. విషయం తెలుసుకున్న అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎస్ఐ వెంకన్న అంత్యక్రియలు నిర్వహించడానికి ముందుకు వచ్చారు. ఆమె ముస్లిం కావడంతో మత పెద్ద హుస్సేన్‌తో మాట్లాడి శ్మశానవాటికలో సొంత ఖర్చులతో ఖననం చేయించారు.

వడదెబ్బతో మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 25: రాష్ట్రంలో వడదెబ్బకు గురై మృతి చెందిన వారికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బీకేయంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు టి.వెంకట్రాములు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయని వ్యవసాయ పనులు, ఉపాధి హామీ పనులు, కూలి పనులకు వెళ్లిన వారికి వడదెబ్బ తగలడంతో నిత్యం ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగాలేక కూలి పనులకు పోతే తప్ప కుటుంబం గడవని దుర్భరమైన పరిస్థితుల్లో పనులకు వెళుతున్నారని తెలిపారు. ఉపాధి పనులు చేసే ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి

ఫెస్ట్ ప్రారంభోత్సవంలో శశికాంత్, శాస్త్రవేత్త శంకరి తదితరులు

ఖైరతాబాద్,ఏప్రిల్ 25:విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధి పెంచుకోవాలని ఉస్మానియా వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శశికాంత్ సూచించారు. పంజాగుట్ట అరోరా కాలేజీలో అనుకృతి -2025 పేరిట ఏర్పాటు చేసిన టెక్నో-మేనేజ్మెంట్ ఫెస్ట్‌ను డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్మెంట్ లాబొరేటరీ(డీఆర్‌డీఎల్) శాస్త్రవేత్త శంకరి, కాలేజీ ప్రిన్సిపాల్ సుష్మతో కలిసి ప్రారంభించారు. శశికాంత్ మాట్లాడుతూ.. ఉన్నత లక్ష్యాలు పెట్టుకున్న విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. పుస్తక పఠనం ద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ శ్రీదేవి, ఎంబీఏ హెచ్‌ఓడీ అంజలి, చంద్ర పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాంబాగ్‌లో రోడ్డు పక్కన చెత్తచెదారం

నందిముస్లాయిగూడలో జీహెచ్‌ఎంసీ పార్కు ముందు పేరుకుపోయిన చెత

జనావాసాల మధ్యే చెత్త

దుర్వాసనతో స్థానికుల ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 25: అత్తాపూర్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారుల పక్కన చెత్త కుప్పలుగా పేరుకుపోతున్నది. ఎక్కడ చూసినా చెత్తే దర్శనమిస్తున్నది. ప్రతిరోజు ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించేందుకు ఆటో రిక్షాలను నడిపిస్తున్నామని గొప్పలు చెబుకుంటున్నారని, అధికారులు చెత్త తరలింపు జరగడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెత్త సేకరించేందుకు ఆటో రిక్షాలు రాకపోవడంతోనే రోడ్ల పక్కన చెత్త పడేస్తున్నామని ప్రజలు వెల్లడిస్తున్నారు. దీంతో అత్తాపూర్ డివిజన్ పరిధిలోని నందిముస్లాయిగూ, నౌనెంబర్, సిక్‌నీ, అత్తాపూర్, హైదర్‌గూడ, పాండురంగానగర్, జనప్రియ తదితర ప్రాంతాల్లో చెత్త కుప్పలు దర్శనం ఇస్తున్నాయి. రోజుల తరబడి చెత్తను తరలించకపోవడంతో ఈ ప్రాంతాలు దుర్వాసనతో నిండిపోతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జీహెచ్‌ఎంసీ పార్కుల ప్రాంతాల్లోనే చెత్తచెదారాలను, వ్యర్థాలను ప్రజలు డంప్ చేస్తున్నారు. ప్రజలు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. పారిశుధ్యంపై దృష్టి తీసుకోవాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దోమలు సైతం విపరీతంగా పెరిగిపోయి విజృంభిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో నివసిస్తున్న చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు పేరుకుపోయి ఉన్న చెత్త దుర్వాసనతో అనేక రోగాల బారినపడుతున్నారు. ప్రధాన రహదారులపైనే సమస్య ఇంత తీవ్రంగా ఉంటే ఇక అంతర్గత బస్తీల్లో పేరుకుపోతున్న చెత్త దుస్థితి మరింత ఘోరంగా ఉందని స్థానికులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్లపై పేరుకుపోతున్న చెత్తచెదారాలను తొలగించి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతున్నారు.

యూపీఎస్సీ ఫలితాల్లో ఆర్క్ రిఫ్లెక్షన్ విజయదుందుబి

సిటీబ్యూరో, ఏప్రిల్ 25(నమస్తే తెలంగాణ): యూపీఎస్సీ ఫలితాల్లో అశోక్‌నగర్‌లోని ఆర్క్ రిఫ్లెక్షన్ ఐఏఎస్ టై మధురమ్ విజయదుందుబి మోగించిందని చైర్మన్ గుమ్మి రాంరెడ్డి, ఎండీ పాకాల మధుసూదన్‌రెడ్డి, అకాడమీ ఛీఫ్ మెంటర్ వివేక నందా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వంద లోపు 5ర్యాంకులు సాధించడం.. వీళ్లంతా ఐఏఎస్‌లు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఫలితాల్లో 26 ర్యాంకులు సాధించినట్టు పేర్కొన్నారు. 2030 నాటికి వంద ర్యాంకులు సాధిస్తామని చెప్పారు. 2025కు గాను అడ్మిషన్లు ఓపెన్ అయ్యాయని వివరించారు. మరింత సమాచారం కోసం 91774 67753 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

MOGHAL COLLEGE OF EDUCATION-(B.Ed.,)
Bandlaguda, Near Chandrayangutta X Roads, Hyd-05
(Recognized By NCTE, Affiliated to Osmania University)

Applications are invited for the Post of Lecturers in following Subjects:

S. No.	Subject / Post	No.of Post	Required qualifications
1	Perspectives in Education	1	PG in Social Science with M.Ed., & SET/NET/Ph.D.
2	Pedagogy of Mathematics	1	PG in Mathematics with M.Ed., & SET/NET/Ph.D.
3	Pedagogy of Social Sciences	1	PG in Social science with M.Ed., & SET/NET/Ph.D.
4	Pedagogy of Physical Science	1	PG in Physical Science with M.Ed., & SET/NET/Ph.D
5	Fine Arts	1	PG in Fine Arts (MFA)
6	Performing Arts	1	PG in Dance/Music/Theater Art

Note: The Candidates Should Posses Minimum 55% Marks in concerned Subjects. Interested Candidates are required to apply with C.V / Resume with Photo Copies of Certificates and Passport size Photos.
Email: moghalcollegeofeducation@gmail.com, **Ph: 7799395552.**
Sd/- Correspondent

నెలల తరబడి రోడ్డుపైనే..

తుమ్మలబస్తీ దారిలో కుప్పగా పేరుకుపోయిన మట్టి

ఖైరతాబాద్, ఏప్రిల్ 25:వార్షిక నిర్వహణలో జీహెచ్‌ఎంసీ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. గత ఆరు నెలలుగా ఖైరతాబాద్‌లోని తుమ్మలబస్తీ బల్కాపూర్ నాల వద్ద రోడ్డుపై రెండున్నర ఫీట్ల ఎత్తులో మట్టి పేరుకుపోయింది. భారీ వర్షానికి వరద వచ్చిన క్రమంలో నాలాలోని మట్టిని ఎత్తి రోడ్డుపై పోశారు. నాటి నుంచి దానిని తరలించడం లో జీహెచ్‌ఎంసీ అధికారులు అలసత్వం ప్రదర్శించడంతో రోడ్డుపైనే నెలలు తరబడి పడి ఉన్నది. మళ్లీ భారీ వర్షాలు కురిస్తే తిరిగి నాలాలో చేరే అవకాశం ఉందని, తక్షణమే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

స్పా ముసుగులో వ్యభిచారం

బంజారాహిల్స్,ఏప్రిల్ 25: స్పా ముసుగులో కొనసాగుతున్న వ్యభిచార కేంద్రంపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 7లో బోయిని బసవరాజు స్మైలి బ్యూటీ స్పా పేరుతో మసాజ్ సెంటర్ ఏర్పాటు చేశాడు. ఇతర ప్రాంతాల్లో నుంచి యువతులను తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్నాడు ఈ సమాచారం అందుకున్న పోలీసులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. నిర్వాహకుడు బసవరాజుతో పాటు ఇద్దరు కస్టమర్లను అరెస్ట్ చేసిన పోలీసులు ఇద్దరు సెక్స్ వర్కర్లను రెస్క్యూ హోం కు తరలించారు.

నాగార్జున కాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

కాలనీవాసులతో కలిసి వాటర్ వర్క్స్ బోర్డ్ ఎండీ అశోక్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్

వాటర్ వర్క్స్ బోర్డ్ ఎండీని కలిసిన సోమాజిగూడ కార్పొరేటర్

వెంగళరావునగర్, ఏప్రిల్ 25:అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ విధానంతో ఇబ్బందులు పడుతున్న సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడలోని నాగార్జున కాలని, విజయ టవర్స్, రామకృష్ణ టవర్స్, కమ్మసంఘం, శ్రీనిలయ అపార్ట్‌మెంట్స్ వాసుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ వాటర్ వర్క్స్ బోర్డ్ ఎండీ అశోక్‌రెడ్డిని సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో కలిశారు. ఈ కాలనీల్లో ఎన్నో ఏండ్లుగా దుర్గంధ డ్రైనేజీతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా ఇమేజ్ హాస్పిటల్ నుంచి బిగ్ బజార్ వరకు మెయిన్ రోడ్డులో ఉన్న పైప్‌లైన్ జామ్ కావడంతో నాగార్జున కాలనీ సమీప ప్రాంతంలో సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే రూ.50 లక్షలు కేటాయించాలని కోరగా.. అందుకు ఎండీ సానుకూలంగా స్పందించారన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడుతామని తెలిపారు.

వరంగల్ సభను విజయవంతం చేయాలి

బంజారాహిల్స్, ఏప్రిల్ 25: వరంగల్‌లో బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ కోరారు. శుక్రవారం ఫిలింనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ సభ పోస్టర్ లను కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆవిష్కరించారు. డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో వరంగల్ సభకు వెళ్లేందుకు కార్యకర్తలతో పాటు అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు అని కార్పొరేటర్ వెంకటేష్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన పేదలు తాము కేసీఆర్ సభకు వస్తాం అని చెబుతున్నారు అని పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ వర్సిటీలో సౌకర్యాలు కల్పించాలి

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 25:కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలోని విద్యార్థినులకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. క్యాంపస్‌లో ఎలుకలు, పాములు, కుక్కలు తిరగడంతోపాటు మరుగుదొడ్లు, తాగునీటి సమస్య ఉందని విద్యార్థినులు ఆందోళన చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. హాస్టల్‌లో విద్యార్థినులు ఉండలేని పరిస్థితి ఉందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ ప్రీ పీహెచ్‌డీ (పీహెచ్‌డీ కోర్స్ వర్క్) పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఈ పరీక్షలను ఈనెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ సాంకేతిక కారణాల రీత్యా దానిని వాయిదా వేసుకున్నట్లు వివరించారు. పరీక్షలను తిరిగి నిర్వహించబోయే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి

సమావేశంలో బీఆర్ఎస్ శ్రేణులకు సూచనలు చేస్తున్న మహేశ్ యాదవ్

ఖైరతాబాద్, ఏప్రిల్ 25: వరంగల్ ఎల్కతుర్తి క్రాస్ రోడ్లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నేత, సోమాజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహేశ్ యాదవ్ కోరారు. శుక్రవారం రాత్రి సోమాజిగూడలో డివిజన్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమాజిగూడ నుంచి వరంగల్ సభకు పది బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరుతుందని, బస్తీల వారీగా కేటాయించిన పిక్ ఆప్ పాయింట్ల వద్ద బస్సులను ఎక్కాలన్నారు. అలాగే శ్రేణులకు కల్పిస్తున్న సదుపాయాలు, తిరుగు ప్రయాణం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎస్కె అహ్మద్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణమ్మ, మధుకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాతికేళ్ల పార్టీ వేడుకలకు తరలిరావాలి

వెంగళరావునగర్, ఏప్రిల్ 25: పాతికేళ్ల బీఆర్ఎస్ పార్టీ వేడుకలకు తరలిరావాలని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య పిలుపునిచ్చారు. మధురానగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరంగల్‌లో జరిగే సభకు వెంగళరావునగర్ డివిజన్ నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని.. కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు బ్రహ్మాండంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు శ్యామ్‌రావు, వేణు, అంబటి రామక్రిష్ణ, ఆంజనేయులు యాదవ్, సత్యనారాయణ, పవన్, గజ్జల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ దేదీప్య

బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడిగా శ్రీకాంత్ ఎన్నిక

వెంకటేశ్వరకాలనీ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీకాంత్‌తో పార్టీ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి. కార్పొరేటర్ కవితారెడ్డి

బంజారాహిల్స్, ఏప్రిల్ 25: వెంకటేశ్వర కాలనీ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా బంజారాహిల్స్ రోడ్ నంబర్-4కి చెందిన బందెల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ బీఆర్ఎస్ నేతల సమావేశంలో సీనియర్ నేతలు, ఉద్యమకారులు, కార్యకర్తల సమక్షంలో శ్రీకాంత్‌ను అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ప్రకటించారు. తెలంగాణ జాగృతి నేతగా కీలకపాత్ర పోషించిన తనకు డివిజన్ అధ్యక్ష పదవి రావడం సంతోషంగా ఉందని, బీఆర్ఎస్ పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు రామచందర్, సారంగపాణి, యాకరి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

లాంగ్వేజెస్ కోర్సుల జవాబుపత్రాల నకలకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపరుకు రూ.10,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 3వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే


టీచర్లతో కలిసి చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్న కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి

ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్లే స్కూల్ విద్య

జూబ్లీహిల్స్,ఏప్రిల్ 25: హైదరాబాద్ నగరంలో అంగన్‌వాడీ కేంద్రాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. పేద పిల్లల ఆలనా..పాలనా చూసుకుంటూ అక్షరాభ్యాసానికి పరిమితమైన అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇటీవల గ్రాడ్యుయేషన్ డే అట్టహాసంగా జరుపుకుంటున్నారు. ప్రైవేట్ స్కూల్‌లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు ఆయా కేంద్రాలలో అక్షరాభ్యాసం పూర్తి చేసుకున్న ఐదేళ్లలోపు పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చి ప్రాథమిక పాఠశాలల్లో అడ్మిషన్లు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో గ్రేడ్లు ప్రకటించి గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నారు. శుక్రవారం రహమత్ నగర్ డివిజన్ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌నగర్ అంగన్‌వాడీ సెంటర్లో స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. లక్షలాది రూపాయలు వెచ్చించి అప్పుల పాలు కావొద్దని హితవుపలికారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్ డివిజన్ ఎస్ఎస్‌బీనగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్ డి.అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇతర టీచర్లు ధనలక్ష్మి, అనిత, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దోమల నివారణకు జీహెచ్‌ఎంసీ చర్యలు

మూసీలో గుర్రపుడెక్కను తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

గుర్రపు డెక్కన్ తొలగిస్తున్న అధికారులు
అత్తాపూర్ నుంచి మలక్ పేట్

బండ్లగూడ, ఏప్రిల్ 25: ప్రజల పాలిట శాపంగా మారిన దోమల వృద్ధికి మూలమైన గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించడానికి జీహెచ్‌ఎంసీ సుదీర్ఘమైన ప్రణాళికలతో పనులను ప్రారంభించింది. అత్తాపూర్ డివిజన్ నుంచి మలక్‌పేట మూసీకి ఉత్తర దక్షిణ దిక్కులలో హిటాచితో ఉత్తర దక్షిణ దిక్కులలో హిటాచిలతో గుర్రపు డెక్కన్ తొలగించే కార్యక్రమాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులు మొదలు పెట్టారు. దీనికి తోడు దోమలు మరల వృద్ధి చెందకుండా ఉండేందుకు డ్రోన్ల సాయంతో యాంటీ లార్వాలను పిచికారి చేస్తున్నారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలో ప్రారంభమైన ఈ గుర్రపు డెక్క తొలగింపులు రెండో బాలాజీ విభాగం అధికారి నామాల శ్రీనివాస్‌తోపాటు సహాయ అధికారులు లక్ష్మీనారాయణ ఉదయ్ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. మూడు నెలలపాటు మూడు నెలలపాటు ఈ గుర్రపుడెక్క తొలగింపు కార్యక్రమం కొనసాగుతున్నట్లు వారు తెలిపారు. ఇటీవల కాలంలో మూసీ పరివాహక ప్రాంతాల్లో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

క్రీడలతో ఆరోగ్యంతోపాటు ఏకాగ్రత

నార్త్‌జోన్ అడిషనల్ డీసీపీ అశోక్

క్రీడా పోటీలను ట్రోఫీని ఆవిష్కరిస్తున్న నార్త్‌జోన్ డీసీపీ అశోక్

బంజారాహిల్స్, ఏప్రిల్ 25: క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం, ఏకాగ్రత పెరుగుతుందని నార్త్‌జోన్ అడిషనల్ డీసీపీ పి. అశోక్ అన్నారు. బంజారాహిల్స్‌లోని జేఎన్ఐఏఎస్(జవహర్‌లాల్ నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్) ఆర్కిటెక్ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కురుక్షేత్ర-2025 ఆటల పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణను తీసుకురావడంతోపాటు చదువుల్లో కూడా రాణించేందుకు దోహద పడతాయన్నారు. జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి.సురేశ్ మాట్లాడుతూ.. ఇది కురుక్షేత్ర 9వ ఎడిషన్ అని, ప్రతియేటా క్రీడా పోటీలతోపాటు ఫ్యాషన్ డిజైనింగ్, జర్నలిజం, డిజైనింగ్, ఫొటోగ్రఫీ రంగాల్లో కూడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్నామన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో తెలంగాణలోని అన్ని ఆర్కిటెక్ కాలేజీల విద్యార్థులు పాల్గొంటారని, ఆదివారం రోజు ముగింపు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ట్రోఫీని అడిషనల్ డీసీపీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏసీపీ గోపాలకృష్ణ, సినీ సంగీత దర్శకుడు కె.నిహాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వలస కార్మికుల హక్కులకు చట్టాలను అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రాజ్

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 25: రాష్ట్రంలోని వలస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి హక్కులను కాపాడేందుకు కార్మిక చట్టాలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో 'వలస కార్మికుల సమస్యలు-పరిష్కార మార్గాలు' అనే అంశంపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నచోట ఉపాధి లేక పొట్టకూటి కోసం నగరాలకు వలస వచ్చిన కార్మికులు కష్టాల జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ సదస్సులో ఏఐటీయూసీ నగర కార్యదర్శి కమతం యాదగిరి, రంగారెడ్డి జిల్లా పానుగంటి పర్వతాలు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నేతలు మేకల శ్రీనివాస్, శేఖర్ రెడ్డి,ప్రవీణ్ పాల్గొన్నారు.